క్లుప్తంగా

బొడ్రాయి ప్రతిష్ఠాపన



సీతారామ దేవాలయం

కేశంపేట: మండలంలోని లేమామిడి గ్రామంలో రేపటి (గురువారం) నుంచి శ్రీసీతారామ లక్ష్మణ, మహాగణపతి, పోశమ్మ, బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఈ నెల 10 వరకు నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ శ్రీశైలంగౌడ్ తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి



నవీన్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

నందిగామ: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వమే రావాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ జెడ్పీవైస్ చైర్మన్ నాగరకుంట నవీన్‌రెడ్డి అన్నారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో నవీన్‌రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో అభిమానులు, అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చి నవీన్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు చేయలేని అనేక అభివృద్ధి పనులను బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. షాద్‌నగర్‌లో సైతం వేల కోట్ల రూపాయల వ్యయంతో స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అనేక రకాలైన అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. మూడోసారి అంజయ్య యాదవ్ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కుమార్, సుదర్శన్ గౌడ్, సురేందర్, శేఖర్, భూపాల్, మల్లేష్, కృష్ణయ్య, రాజేందర్, అశోక్ పాల్గొన్నారు.

పశువుల పట్టివేత

యాచారం: డీసీఎంలో కబేళాకు అక్రమంగా తరలిస్తున్న పశువులను సోమవారం యాచారం పోలీసులు పట్టుకున్నారు. వివరాలు.. నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన రమేష్ డీసీఎంలో 13 పశువులను నగరంలోని కబేళాకు తరలిస్తున్న సమాచారం అందుకున్న పోలీసులు యాచారంలో వాహనాల తనిఖీలు చేపట్టగా డీసీఎంలో పశువులున్నట్లు గుర్తించి వాహనాన్ని స్వాధీనం చేసుకుని.. రమేష్‌ను అరెస్టు చేశారు. పశువులను నగరంలోని గోశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదయ్య తెలిపారు.

ఫార్మాసిటీని రద్దు చేయిస్తా

యాచారం: ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ సేవకుడిగా పనిచేయడంతో పాటు మండల ప్రజలకు శాపంగా మారిన ఫార్మాసిటీ, మైనింగ్ జోన్‌ను రద్దు చేయిస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్‌గౌడ్ పేర్కొన్నారు. యాచారం మండల కేంద్రంలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దయానంద్ గౌడ్ మాట్లాడుతూ... యాచారం మండలంలో పార్టీకి మంచి ఆదరణ ఉందని అన్నారు. ఈనెల 30న పోలింగ్ ముగిసేవరకు ప్రతి గ్రామంలోని ఓటర్లను కలిసి కమలం పువ్వు గుర్తుపై ఓటేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఈజీఎస్ నిధుల ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. యాచారం మండలంలోని ప్రధాన సమస్యలైన ఫార్మాసిటీ, మైనింగ్‌జోన్ రద్దు కోసం కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి సందీప్ సాహెబ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

జయశ్రీకి డాక్టరేట్

ఆమనగల్లు: హైదరాబాద్‌లోని రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి మహిళా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జయశ్రీని డాక్టరేట్ వరించింది. మీర్‌పేటలో నివాసం ఉండే జయశ్రీ.. డీన్ రాఘవేంద్ర శర్మ పర్యవేక్షణలో విద్యుత్ వినియోగం ఆదాపై ఉస్మానియా యూనివర్సిటీలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఉస్మానియా యూనివర్సిటీలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జయశ్రీకి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె పలువురు అభినందించారు.



డాక్టరేట్ అందుకుంటున్న జయశ్రీ

మాయమాటలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య, జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి



షాబాద్: హైతాబాద్‌లో ప్రచారం చేస్తున్న కాలె యాదయ్య, అవినాశ్‌రెడ్డి తదితరులు

కొందుర్గు: కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవని, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం కొందుర్గు మండలంలోని రేగడిచిల్కమర్రి, ముట్పూర్, చుక్కమెట్టు, టేకులపల్లి, ఉత్తరాసిపల్లి, బైరంపల్లి, మహదేవ్‌పూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అంజయ్యయాదవ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో బీఆర్‌ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తిరిగి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే అంధకారంలో మునిగిపోతామని తెలిపారు. మరోసారి బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీష్వ కృష్ణయ్య, బీఆర్‌ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, నరేందర్, బుచ్చయ్య, బందులాల్, రామ్‌రెడ్డి, నర్సింహ రెడ్డి, మోహన్ రెడ్డి, అలీమ్, ఖలీల్, ఆంజనేయులు, రవిందర్ రెడి, రామేశ్వర్ రెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

షాబాద్: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య, జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సోలీపేట్, పెద్ద సోలీపేట్, మద్దూరు, రాంసిగ్‌తండా, బిక్యాతండా, హన్మనాయక్‌తండా, హైతాబాద్, పెద్దవేడు, నాందార్‌ఖాన్‌పేట్, దామర్లపల్లి, లింగారెడ్డిగూడ, సాయిరెడ్డిగూడ తదితర గ్రామాల్లో జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో సీఎం అభ్యర్థులు ఎక్కువ, వారికి వచ్చే ఓట్లు తక్కువని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ పేదలకు ఉపయోగరకంగా మేనిఫెస్టో రూపొందించారని అన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసి సామాన్య ప్రజలకు అండగా నిలిచిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. ఇంటింటికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఆసరా పెన్షన్, రైతులకు పెట్టుబడి సాయం పెంచడం, ప్రతి కుటుంబానికి బీమా సదుపాయం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో చందనవెల్లి, సీతారాంపూర్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు. స్థానిక యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్‌రావు, సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, వెంకటయ్య, కొలన్ ప్రభాకర్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తదితరులున్నారు.

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

శంకర్‌పల్లి: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య సతీమణి, నవాబ్‌పేట్ జెడ్పీటీసీ కాలె జయమ్మ, ఎంపీపీ కాలె భవాని అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బుల్కాపురం, శ్రీరాంనగర్, హనుమాన్‌నగర్ తదితర కాలనీల్లో కాలె యాదయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మూడోసారి యాదయ్యకు ఓటు వేసి గెలిపిస్తే చేవెళ్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, జెడ్పీటీసీ గోవిందమ్మ, కౌన్సిలర్లు జూలకంటి లక్ష్మమ్మ, గోపాల్, జూలకంటి స్వేత, చంద్రమౌళి, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి కేసీఆరే ముఖ్యమంత్రి

మొయినాబాద్: రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్ అన్నారు. మండలంలోని అప్పోజీగూడలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, సర్పంచ్ రాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింహ్మగౌడ్, చెన్నయ్య, రాఘవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటేయండి

శంకర్‌పల్లి: ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలని చేవెళ్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మోకిల ఆయన తండాలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు కుర్తుకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. 65ఏళ్ల పాలనలో జరగని అభివృద్ధి పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిందన్నారు. అభివృద్ధికి అంతరాయం కలుగకూడదంటే మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రావాలని అన్నారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ గోవిందమ్మ, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, ఎంపీటీసీ సరిత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు వెంకట్ రెడ్డి, రాజునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్‌ఖన్నా పాల్గొన్నారు.



కొందుర్గు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



శంకర్‌పల్లి: ప్రచారం నిర్వహిస్తున్న కాలె యాదయ్య



మొయినాబాద్: అప్పోజీగూడలో ప్రచారం చేస్తున్న నాయకులు



శంకర్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ జయమ్మ తదితరులు

చెల్లీ.. నీ ఓటు నాకే వేయాలి



ఓటు వేయాలని యువతిని అభ్యర్థిస్తున్న శంకర్

షాద్‌నగర్‌రూరల్: జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా అభ్యర్థి శంకర్ ఇంటింటి ప్రచారంలో భాగంగా శంకర్ ఓ యువతికి నమస్కరిస్తూ చెల్లీ...నీ ఓటు నాకే వేయాలి తల్లీ.. అంటూ ఓటును అభ్యర్థించారు.

ప్రచార రథంపై ఫొటో తొలగింపు

షాద్‌నగర్: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి అందెబాబయ్య ప్రచార రథం సోమవారం మండల పరిధిలోని కాశిరెడ్డి గూడలో తిరుగుతుండగా పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అభిమాని బీజేపీ ప్రచార రథం ఫ్లెక్సీని చింపివేశాడు. బీజేపీ టికెట్ ఆశించిన విష్ణువర్ధన్‌రెడ్డికి టికెట్ రాకపోవడంతో ఆయన ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి బారిలోకి దిగాడు. విష్ణువర్ధన్ రెడ్డి ఫొటో బీజేపీ ప్రచార రథంపై ఉండటంతో తీసివేయాలని చెప్పినా బీజేపీ నాయకులు పట్టించుకోవడంలేదని ఆ గ్రహానికి గురైన పాలమూరు అభిమాని ప్రచార రథం ఫ్లెక్సీని చింపివేశాడు. మిగతా ప్రచార వాహనాలపై పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఫొటోలను తొలగించకపోతే అభిమాను లే ఫొటోలను తొలగిస్తారని హెచ్చరించారు.

ఇంద్రసేనారెడ్డికి సత్కారం

ఆమనగల్లు: త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ ఘనంగా సత్కరించారు. కల్వకుర్తి పట్టణంలో సోమవారం జరిగిన కార్యక్రమానికి వచ్చిన గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని రాంపాల్‌నాయక్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



చేవెళ్ల: ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నేతలు

కేశంపేట: బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అందె బాబాయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని లింగంధన, తొమ్మిదిరేకుల, కాకునూర్, పుణ్య తండా, కొండారెడ్డిపల్లి, పోమాల్‌పల్లి, దేవునిగుడి తండా, ఇప్పలపల్లి, పాపిరెడ్డిగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై యూరియాను అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు ఇస్తూ గతంలో వ్యవసాయ పరికరాలపై ఇస్తున్న సబ్సిడీలో కోతవిధిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో రఘురాంగౌడ్, అభిషేక్‌యాదవ్, శివాజీ, యుగేందర్, పాండురంగారెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకే ప్రజల మద్దతు

చేవెళ్ల: బీజేపీకి గ్రామాల్లో ప్రజల బ్రహ్మరథం పడుతున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు పాండురంగారెడ్డి, అత్తెల్లి అనంత్‌రెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని ఆలూరులో సోమవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్.రత్నం తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పాలన, వారి మోసాలను ప్రజలు చూశారని ఈసారి బీజేపీ అవకాశం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. యువత బీజేపీ వైపే ఉందని తెలిపారు. ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి కేఎస్ రత్నంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకట్‌రెడ్డి, శర్వలింగం, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, కృష్ణ, అభి, కృష్ణగౌడ్, ఇంద్రాసేనారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.



ప్రచారంలో ఓట్లు అడుగుతున్న బాబాయ్య

కే.ఎస్ రత్నంను గెలిపించండి

శంకర్‌పల్లి: చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థి కే.ఎస్ రత్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మిర్జాగూడ, మేయాఖాన్‌గడ్డ, ఇంద్రారెడ్డినగర్ కాలనీల్లో అభ్యర్థి కే.ఎస్ రత్నంతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం అన్ని రకాలుగా దోపిడీకి గురయిందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య కుటుంబ పాలనను అంతమొందించాలని మండిపడ్డారు. ప్రతి ఒక్కరూ కమలం గుర్తుకు వేటు వేసి కేఎస్ రత్నంను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు రాములుగౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్‌సింగ్, మాజీ ఎంపీపీ బీర్ల నర్సింహా, మిర్జాగూడ మాజీ సర్పంచ్ సంజీవ, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు



కేశంపేట: ప్రచారం చేస్తున్న నాయకులు

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ పీఏసీఎస్ చైర్మన్‌లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ శైలజ, మహిళ అధ్యక్షురాలు సమత, సరిత, వీరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని ఈర్లపల్లి, ఎన్కేపల్లి, బస్తేపూర్, చనువెల్లి, దామరగిద్ద గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీంభరత్‌ను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం నెరవేర్చాలేదని ఆరోపించారు. బీఆర్‌ఎస్‌తో ప్రజలకు ఒరిగింది ఏమిలేదన్నారు. దామరగిద్ద గ్రామంలో మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా ఆధ్వర్యంలో యువకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆగిరెడ్డి, సర్పంచులు రాజశేఖర్, శైలజ, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, నర్సింలు, మల్లేశ్, ఉప సర్పంచ్ కృష్ణాగౌడ్, మాజీ ఎంపీటీసీ నర్సింహ్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

కేశంపేట: మండలంలోని పాపిరెడ్డిగూడలో కాంగ్రెస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పారు. హస్తం గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో గ్రామ ఉప సర్పంచ్ సుందరయ్య, మాజీ సర్పంచ్ శివయ్య, సత్యంగౌడ్, నర్సింలు, రాంచంద్రయ్య, వీరేష్, బాలరాజ్, నాగయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో పక్కా అభివృద్ధి

షాద్‌నగర్‌రూరల్: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో అభివృద్ధి పక్కాగా జరుగుతుందని ఆ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని రాయికల్, జోగమ్మగూడ, రామేశ్వరం, రామేశ్వరంతండా, విఠ్యాల, అన్నారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి శంకర్ ఇంటింటి తిరుగుతూ ఆరు గ్యారంటీలపై ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ హయాంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మళ్లీ కొత్త మేనిఫెస్టోతో సీఎం కేసీఆర్ ప్రజలను మరోమారు మోసం చేసేందుకు వస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ అరుణవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు రాకేష్‌రెడ్డి, కుమ్మరిశ్రీనివాస్, ముబారక్‌అలీ, అందెశ్రీకాంత్ పాల్గొన్నారు.



షాద్‌నగర్‌రూరల్: ప్రచారం చేస్తున్న శంకర్



చేవెళ్ల: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నేడు చేవెళ్లలో ప్రచారం

చేవెళ్ల: మండల కేంద్రంలోని పలు కాలనీలో నేడు (మంగళవారం) ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయనున్నట్లు ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, వార్డు సభ్యుడు అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారని చెప్పారు. మంగళవారం ఉదయం చేవెళ్ల మండలంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, చంద్రారెడ్డినగర్, వీరభద్రనగర్, టీచర్స్ కాలనీలతో పాటు కేసారం గ్రామంలో ప్రచారం ఉంటుందని తెలిపారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

మొయినాబాద్: రోడ్డు పక్క నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా కారు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భాస్కర ఆస్పత్రి ఎదుట హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన సునుగంటి బుచ్చయ్య(60) ఆదివారం రాత్రి భాస్కర ఆస్పత్రిలో ఉన్న తన కొడుకుకు మందులు తీసుకుని రోడ్డు పక్కనుంచి వెళ్తుండగా హైదరాబాద్ నుంచి చేవెళ్ల వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానిక భాస్కర ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి జ్యోతి

చేవెళ్ల: విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలతో ముందుకు సాగుతోందని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచన లత అన్నారు. మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఇన్‌చార్జి జ్యోతి ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం తొలిమెట్టు కార్యక్రమంపై ఓరియేంటేషన్, వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పాఠశాలలు పిల్లల కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన తొలిమెట్టు కార్యక్రమం మహోన్నతమైందన్నారు. దీని ద్వారా రాష్ట్రంలోని 25లక్షల మంది వాలంటీరిలు ప్రైమరీ స్కూల్ విద్యలో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారి సమస్యకు పరిష్కారం చూపించేలా పని చేస్తారన్నారు. వారానికి ఒక రోజు ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి విద్యా నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో డిగ్రీ కళాశాల నుంచి 64 మంది పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల మెరీ మట్టి మేరా దేశ్ అనే కార్యక్రమం ద్వారా అమృత కలశంలో మట్టి పాత్ర కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఇన్‌చార్జి జ్యోతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అండగా ఉంటా..

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: రానున్న ఎన్నికల్లో మీ బిడ్డలా ఆశీర్వదిస్తే మీకు అండగా ఉంటానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కాశిరెడ్డిగూడ, చింతగూడ, బూర్గుల, నేరళ్లచెరువు, మధురాపూర్, శేరిగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.....గత నాలుగేళ్లుగా గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. ఆడపడుచులకు రాఖీ కానుక, ఉచిత వైద్య శిబిరాలు, అంబలి కేంద్రాలు, హెల్మెట్ల పంపిణీ, డ్రైవింగ్ లైసెన్సు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలతో మీ ముందుకు వచ్చానని అన్నారు. గ్రామాలలో పర్యటించి ప్రజల కష్టాలను తెలుసుకున్నానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో సింహం గుర్తుకు మీ ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇస్నాతిశ్రీనివాస్, ఆకులప్రదీప్, విజయభాస్కర్, వెంకట్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, నర్సింహ్మయాదవ్, మోహన్‌సింగ్, లష్కర్‌నాయక్, శ్రీరాంరెడ్డి, అనిల్‌గౌడ్, పవన్‌కుమార్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, వినోద్‌నాయక్, కరుణాకర్, గణేష్, కిషన్‌నాయక్, లింగం తదితరులు పాల్గొన్నారు.

విష్ణువర్ధన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం

కొందుర్గు: బీజేపీ టికెట్ ఆశించి భంగపడ్డ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి బరిలో దిగారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామంలో పర్యటించారు. వీరన్నపేట గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక్కసారి తన గెలిపించి ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. తను ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేస్తానన్నారు. కార్యక్రమంలో యాదగిరి, శివ, శ్రీను, రాము, బాలు, నర్సింహ, అశోక్, నవీన్, సత్యం, రమేష్ పాల్గొన్నారు.



కొందుర్గు: గ్రామస్తులతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

క్లుప్తంగా

బొడ్రాయి ప్రతిష్ఠాపన



సీతారామ దేవాలయం

కేశంపేట: మండలంలోని లేమామిడి గ్రామంలో రేపటి (గురువారం) నుంచి శ్రీసీతారామ లక్ష్మణ, మహాగణపతి, పోశమ్మ, బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఈ నెల 10 వరకు నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ శ్రీశైలంగౌడ్ తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి



నవీన్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

నందిగామ: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వమే రావాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ జెడ్పీవైస్ చైర్మన్ నాగరకుంట నవీన్‌రెడ్డి అన్నారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో నవీన్‌రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో అభిమానులు, అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చి నవీన్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు చేయలేని అనేక అభివృద్ధి పనులను బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. షాద్‌నగర్‌లో సైతం వేల కోట్ల రూపాయల వ్యయంతో స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అనేక రకాలైన అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. మూడోసారి అంజయ్య యాదవ్ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కుమార్, సుదర్శన్ గౌడ్, సురేందర్, శేఖర్, భూపాల్, మల్లేష్, కృష్ణయ్య, రాజేందర్, అశోక్ పాల్గొన్నారు.

పశువుల పట్టివేత

యాచారం: డీసీఎంలో కబేళాకు అక్రమంగా తరలిస్తున్న పశువులను సోమవారం యాచారం పోలీసులు పట్టుకున్నారు. వివరాలు.. నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన రమేష్ డీసీఎంలో 13 పశువులను నగరంలోని కబేళాకు తరలిస్తున్న సమాచారం అందుకున్న పోలీసులు యాచారంలో వాహనాల తనిఖీలు చేపట్టగా డీసీఎంలో పశువులున్నట్లు గుర్తించి వాహనాన్ని స్వాధీనం చేసుకుని.. రమేష్‌ను అరెస్టు చేశారు. పశువులను నగరంలోని గోశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదయ్య తెలిపారు.

ఫార్మాసిటీని రద్దు చేయిస్తా

యాచారం: ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ సేవకుడిగా పనిచేయడంతో పాటు మండల ప్రజలకు శాపంగా మారిన ఫార్మాసిటీ, మైనింగ్ జోన్‌ను రద్దు చేయిస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్‌గౌడ్ పేర్కొన్నారు. యాచారం మండల కేంద్రంలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దయానంద్ గౌడ్ మాట్లాడుతూ... యాచారం మండలంలో పార్టీకి మంచి ఆదరణ ఉందని అన్నారు. ఈనెల 30న పోలింగ్ ముగిసేవరకు ప్రతి గ్రామంలోని ఓటర్లను కలిసి కమలం పువ్వు గుర్తుపై ఓటేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఈజీఎస్ నిధుల ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. యాచారం మండలంలోని ప్రధాన సమస్యలైన ఫార్మాసిటీ, మైనింగ్‌జోన్ రద్దు కోసం కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి సందీప్ సాహెబ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

జయశ్రీకి డాక్టరేట్

ఆమనగల్లు: హైదరాబాద్‌లోని రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి మహిళా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జయశ్రీని డాక్టరేట్ వరించింది. మీర్‌పేటలో నివాసం ఉండే జయశ్రీ.. డీఎస్ రాఘవేంద్ర శర్మ పర్యవేక్షణలో విద్యుత్ వినియోగం ఆధాపై ఉస్మానియా యూనివర్సిటీలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఉస్మానియా యూనివర్సిటీలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జయశ్రీకి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.



డాక్టరేట్ అందుకుంటున్న జయశ్రీ

మాయమాటలు నమ్మొద్దు

- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య, జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి



షాబాద్: హైతాబాద్‌లో ప్రచారం చేస్తున్న కాలె యాదయ్య, అవినాశ్‌రెడ్డి తదితరులు

కొందుర్గు: కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవని, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం కొందుర్గు మండలంలోని రేగడిచిల్కమర్రి, ముట్పూర్, చుక్కమెట్టు, టేకులపల్లి, ఉత్తరాసిపల్లి, బైరంపల్లి, మహదేవ్‌పూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అంజయ్యయాదవ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో బీఆర్‌ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తిరిగి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే అంధకారంలో మునిగిపోతామని తెలిపారు. మరోసారి బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీష్వ కృష్ణయ్య, బీఆర్‌ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, నరేందర్, బుచ్చయ్య, బందులాల్, రామ్‌రెడ్డి, నర్సింహ రెడ్డి, మోహన్ రెడ్డి, అలీమ్, ఖలీల్, ఆంజనేయులు, రవిందర్ రెడి, రామేశ్వర్ రెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

షాబాద్: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య, జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సోలీపేట్, పెద్ద సోలీపేట్, మద్దూరు, రాంసిగ్‌తండా, బిక్యాతండా, హన్మనాయక్‌తండా, హైతాబాద్, పెద్దవేడు, నాంధార్‌ఖాన్‌పేట్, దామర్లపల్లి, లింగారెడ్డిగూడ, సాయిరెడ్డిగూడ తదితర గ్రామాల్లో జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో సీఎం అభ్యర్థులు ఎక్కువ, వారికి వచ్చే ఓట్లు తక్కువని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ పేదలకు ఉపయోగకరంగా మేనిఫెస్టో రూపొందించారని అన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసి సామాన్య ప్రజలకు అండగా నిలిచిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. ఇంటింటికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఆసరా పెన్షన్, రైతులకు పెట్టుబడి సాయం పెంచడం, ప్రతి కుటుంబానికి బీమా సదుపాయం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో చందనవెల్లి, సీతారాంపూర్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్‌రావు, సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీనివాస్‌గౌడ్, నర్సింహారెడ్డి, వెంకటయ్య, కొలన్ ప్రభాకర్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తదితరులున్నారు.

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

శంకర్‌పల్లి: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య సతీమణి, నవాబ్‌పేట్ జెడ్పీటీసీ కాలె జయమ్మ, ఎంపీపీ కాలె భవాని అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బుల్కాపురం, శ్రీరాంనగర్, హనుమాన్‌నగర్ తదితర కాలనీల్లో కాలె యాదయ్యకు మద్దతగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మూడోసారి యాదయ్యకు ఓటు వేసి గెలిపిస్తే చేవెళ్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, జెడ్పీటీసీ గోవిందమ్మ, కౌన్సిలర్లు జూలకంటి లక్ష్మమ్మ, గోపాల్, జూలకంటి స్వేత, చంద్రమౌళి, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి కేసీఆరే ముఖ్యమంత్రి

మొయినాబాద్: రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్ అన్నారు. మండలంలోని అప్పోజీగూడలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, సర్పంచ్ రాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాగౌడ్, చెన్నయ్య, రాఘువేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటేయండి

శంకర్‌పల్లి: ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలని చేవెళ్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మోకిల ఆయన తండాలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు కుర్తుకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. 65ఏళ్ల పాలనలో జరగని అభివృద్ధి పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిందన్నారు. అభివృద్ధికి అంతరాయం కలుగకూడదంటే మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రావాలని అన్నారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ గోవిందమ్మ, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, ఎంపీటీసీ సరిత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు వెంకట్ రెడ్డి, రాజునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్‌ఖన్నా పాల్గొన్నారు.



కొందుర్గు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



శంకర్‌పల్లి: ప్రచారం నిర్వహిస్తున్న కాలె యాదయ్య



మొయినాబాద్: అప్పోజీగూడలో ప్రచారం చేస్తున్న నాయకులు



శంకర్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ జయమ్మ తదితరులు

చెల్లీ.. నీ ఓటు నాకే వేయాలి



ఓటు వేయాలని యువతిని అభ్యర్థిస్తున్న శంకర్

షాద్‌నగర్‌రూరల్: జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా అభ్యర్థి శంకర్ ఇంటింటి ప్రచారంలో భాగంగా శంకర్ ఓ యువతికి నమస్కరిస్తూ చెల్లీ...నీ ఓటు నాకే వేయాలి తల్లీ.. అంటూ ఓటును అభ్యర్థించారు.

ప్రచార రథంపై ఫొటో తొలగింపు

షాద్‌నగర్: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి అందెబాబయ్య ప్రచార రథం సోమవారం మండల పరిధిలోని కాశిరెడ్డిగూడలో తిరుగుతుండగా పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అభిమాని బీజేపీ ప్రచార రథం ఫ్లెక్సీని చింపివేశాడు. బీజేపీ టికెట్ ఆశించిన విష్ణువర్ధన్‌రెడ్డికి టికెట్ రాకపోవడంతో ఆయన ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి బారిలోకి దిగాడు. విష్ణువర్ధన్ రెడ్డి ఫొటో బీజేపీ ప్రచార రథంపై ఉండటంతో తీసివేయాలని చెప్పినా బీజేపీ నాయకులు పట్టించుకోవడంలేదని ఆ గ్రహానికి గురైన పాలమూరు అభిమాని ప్రచార రథం ఫ్లెక్సీని చింపివేశాడు. మిగతా ప్రచార వాహనాలపై పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఫొటోలను తొలగించకపోతే అభిమాను లే ఫొటోలను తొలగిస్తారని హెచ్చరించారు.

ఇంద్రసేనారెడ్డికి సత్కారం

ఆమనగల్లు: త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ ఘనంగా సత్కరించారు. కల్వకుర్తి పట్టణంలో సోమవారం జరిగిన కార్యక్రమానికి వచ్చిన గవర్నర్ ఇంద్రసేనా రెడ్డిని రాంపాల్‌నాయక్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



చేవెళ్ల: ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నేతలు

కేశంపేట: బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అందె బాబాయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని లింగంధన, తొమ్మిదిరేకుల, కాకునూర్, పుణ్యతండా, కొండారెడ్డిపల్లి, పోమాల్‌పల్లి, దేవునిగుడి తండా, ఇప్పలపల్లి, పాపిరెడ్డిగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై యూరియాను అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు ఇస్తూ గతంలో వ్యవసాయ పరికరాలపై ఇస్తున్న సబ్సిడీలో కోతవిధిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో రఘురాంగౌడ్, అభిషేక్‌యాదవ్, శివాజీ, యుగేందర్, పాండురంగారెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకే ప్రజల మద్దతు

చేవెళ్ల: బీజేపీకి గ్రామాల్లో ప్రజల బ్రహ్మరథం పడుతున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు పాండురంగారెడ్డి, అత్తెల్లి అనంత్‌రెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని ఆలూరులో సోమవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్.రత్నం తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పాలన, వారి మోసాలను ప్రజలు చూశారని ఈసారి బీజేపీ అవకాశం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. యువత బీజేపీ వైపే ఉందని తెలిపారు. ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి కేఎస్ రత్నంను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకట్‌రెడ్డి, శర్వలింగం, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, కృష్ణ, అభి, కృష్ణగౌడ్, ఇంద్రాసేనారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.



ప్రచారంలో ఓట్లు అడుగుతున్న బాబాయ్య

కే.ఎస్ రత్నంను గెలిపించండి

శంకర్‌పల్లి: చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థి కే.ఎస్ రత్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మిర్జాగూడ, మేయాఖాన్‌గడ్డ, ఇంద్రారెడ్డినగర్ కాలనీల్లో అభ్యర్థి కే.ఎస్ రత్నంతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం అన్ని రకాలుగా దోపిడీకి గురయిందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య కుటుంబ పాలనను అంతమొందించాలని మండిపడ్డారు. ప్రతి ఒక్కరూ కమలం గుర్తుకు వేటు వేసి కేఎస్ రత్నంను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు రాములుగౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్‌సింగ్, మాజీ ఎంపీపీ బీర్ల నర్సింహా, మిర్జాగూడ మాజీ సర్పంచ్ సంజీవ, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు



కేశంపేట: ప్రచారం చేస్తున్న నాయకులు

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ పీఏసీఎస్ చైర్మన్‌లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ శైలజ, మహిళా అధ్యక్షురాలు సమత, సరిత, వీరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని ఈర్లపల్లి, ఎన్కేపల్లి, బస్తేపూర్, చనువెల్లి, దామరగిద్ద గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీంభరత్‌ను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం నెరవేర్చాలేదని ఆరోపించారు. బీఆర్‌ఎస్‌తో ప్రజలకు ఒరిగింది ఏమిలేదన్నారు. దామరగిద్ద గ్రామంలో మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా ఆధ్వర్యంలో యువకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆగిరెడ్డి, సర్పంచులు రాజశేఖర్, శైలజ, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, నర్సింలు, మల్లేశ్, ఉప సర్పంచ్ కృష్ణాగౌడ్, మాజీ ఎంపీటీసీ నర్సింహ్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

కేశంపేట: మండలంలోని పాపిరెడ్డిగూడలో కాంగ్రెస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పారు. హస్తం గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో గ్రామ ఉప సర్పంచ్ సుందరయ్య, మాజీ సర్పంచ్ శివయ్య, సత్యంగౌడ్, నర్సింలు, రాంచంద్రయ్య, వీరేష్, బాలరాజ్, నాగయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో పక్కా అభివృద్ధి

షాద్‌నగర్‌రూరల్: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో అభివృద్ధి పక్కాగా జరుగుతుందని ఆ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని రాయికల్, జోగమ్మగూడ, రామేశ్వరం, రామేశ్వరంతండా, విఠ్యాల, అన్నారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి శంకర్ ఇంటింటి తిరుగుతూ ఆరు గ్యారంటీలపై ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ హయాంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మళ్లీ కొత్త మేనిఫెస్టోతో సీఎం కేసీఆర్ ప్రజలను మరోమారు మోసం చేసేందుకు వస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ అరుణవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు రాకేష్‌రెడ్డి, కుమ్మరిశ్రీనివాస్, ముబారక్‌అలీ, అందెశ్రీకాంత్ పాల్గొన్నారు.



షాద్‌నగర్‌రూరల్: ప్రచారం చేస్తున్న శంకర్



చేవెళ్ల: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నేడు చేవెళ్లలో ప్రచారం

చేవెళ్ల: మండల కేంద్రంలోని పలు కాలనీలో నేడు (మంగళవారం) ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయనున్నట్లు ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, వార్డు సభ్యుడు అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారని చెప్పారు. మంగళవారం ఉదయం చేవెళ్ల మండలంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, చంద్రారెడ్డినగర్, వీరభద్రనగర్, టీచర్స్ కాలనీలతో పాటు కేసారం గ్రామంలో ప్రచారం ఉంటుందని తెలిపారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

మొయినాబాద్: రోడ్డు పక్క నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా కారు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భాస్కర ఆస్పత్రి ఎదుట హైదరాబాద్– బీజాపూర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన సునుగంటి బుచ్చయ్య(60) ఆదివారం రాత్రి భాస్కర ఆస్పత్రిలో ఉన్న తన కొడుకుకు మందులు తీసుకుని రోడ్డు పక్కనుంచి వెళ్తుండగా హైదరాబాద్ నుంచి చేవెళ్ల వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానిక భాస్కర ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జ్యోతి

చేవెళ్ల: విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలతో ముందుకు సాగుతోందని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచన లత అన్నారు. మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఇన్‌చార్జి జ్యోతి ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం తొలిమెట్టు కార్యక్రమంపై ఓరియేంటేషన్, వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పాఠశాలలు పిల్లల కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన తొలిమెట్టు కార్యక్రమం మహోన్నతమైందన్నారు. దీని ద్వారా రాష్ట్రంలోని 25లక్షల మంది వాలంటీరిలు ప్రైమరీ స్కూల్ విద్యలో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారి సమస్యకు పరిష్కారం చూపించేలా పని చేస్తారన్నారు. వారానికి ఒక రోజు ప్రాథమిక పాఠశాలలకు వెళ్లి విద్యా నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో డిగ్రీ కళాశాల నుంచి 64 మంది పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల మెరీ మట్టి మేరా దేశ్ అనే కార్యక్రమం ద్వారా అమృత కలశంలో మట్టి పాత్ర కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఇన్‌చార్జి జ్యోతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అండగా ఉంటా..

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: రానున్న ఎన్నికల్లో మీ బిడ్డలా ఆశీర్వదిస్తే మీకు అండగా ఉంటానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కాశిరెడ్డిగూడ, చింతగూడ, బూర్గుల, నేరళ్లచెరువు, మధురాపూర్, శేరిగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.....గత నాలుగేళ్లుగా గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. ఆడపడుచులకు రాఖీ కానుక, ఉచిత వైద్య శిబిరాలు, అంబలి కేంద్రాలు, హెల్మెట్ల పంపిణీ, డ్రైవింగ్ లైసెన్సు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలతో మీ ముందుకు వచ్చానని అన్నారు. గ్రామాలలో పర్యటించి ప్రజల కష్టాలను తెలుసుకున్నానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో సింహం గుర్తుకు మీ ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇస్నాతిశ్రీనివాస్, ఆకులప్రదీప్, విజయభాస్కర్, వెంకట్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, నర్సింహ్మాయాదవ్, మోహన్‌సింగ్, లష్కర్‌నాయక్, శ్రీరాంరెడ్డి, అనిల్‌గౌడ్, పవన్‌కుమార్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, వినోద్‌నాయక్, కరుణాకర్, గణేష్, కిషన్‌నాయక్, లింగం తదితరులు పాల్గొన్నారు.

విష్ణువర్ధన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం

కొందుర్గు: బీజేపీ టికెట్ ఆశించి భంగపడ్డ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి బరిలో దిగారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామంలో పర్యటించారు. వీరన్నపేట గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక్కసారి తన గెలిపించి ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. తను ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేస్తానన్నారు. కార్యక్రమంలో యాదగిరి, శివ, శ్రీను, రాము, బాలు, నర్సింహ, అశోక్, నవీన్, సత్యం, రమేష్ పాల్గొన్నారు.



కొందుర్గు: గామస్తులతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి